Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, 4 మే, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రపంచ యాత్రికుడు అన్వేష్‌పై కేసు



హైదరాబాద్, క్రైమ్: ప్రముఖ యూట్యూబర్ 'నా అన్వేషణ' అన్వేష్‌పై సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తెలంగాణ డీజీపీతో పాటు పలువురు ప్రముఖులపై తప్పుడు వ్యాఖ్యలు చేశాడనే అభియోగం అతనిపై నమోదు అయినట్లు సమాచారం. తాజాగా బెట్టింగ్ యాప్‌ల ప్రచారం పేరుతో.. తెలంగాణ డీజీపీ జితేందర్, మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఐఏఎస్ అధికారులు శాంతికుమారి, దాన కిశోర్, వికాస్‌రాజు తదితరులు రూ.300 కోట్లు కొట్టేశారంటూ ఓ వీడియో ద్వారా అతను వ్యాఖ్యలు చేశారట. అయితే అన్వేష్ అవాస్తవ, తప్పుడు సమాచారం ప్రచారం చేశారంటూ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రజల్లో గందరగోళం సృష్టించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ అధికారులు, చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు.. పరువుకు భంగం కలిగించేలా వీడియో ఉంది.




# హామీలు సరే.. ఆచరణ ఎప్పుడు ?

**హైదరాబాద్,మే 3, వాయిస్ టుడే):** తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచితాల మీద ఉచితాలు ప్రకటించారు. ఏకంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియాగాంధీ లాంటి వారిని పిలిపించి డిక్లరేషన్లు ప్రకటించారు. కానీ వాటి అమలులో మాత్రం మీన మేషాలు లెక్కిస్తున్నారు. వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో రేవంత్ రెడ్డికి తెలుసు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే నాటి కెసిఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులు ఏర్పాటు చేసింది. గడువు ముగియకముందే ముందుగానే వైన్ షాపుల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించింది. తద్వారా అప్పటి ఎన్నికల్లో నెగ్గడానికి ప్రణాళికలు రూపొందించింది. కానీ ఆ ఎన్నికల్లో ప్రజలు వేరే విధంగా తీర్పు ఇవ్వడంతో భారత రాష్ట్ర సమితికి తల బొప్పి కట్టింది. ఇక నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది. వాటిల్లో కొన్ని మాత్రమే అమలులో పెట్టింది. అమలు ఉన్న పథకాలు కూడా అంతంతమాత్రంగానే ప్రజలకు చేరువవుతున్నాయి. ఇక ఇదే విషయాన్ని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ప్రస్తావిస్తే.. కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగుతోంది. ఇది ఊహించిన పరిణామమే అయినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సరికొత్త పల్లవి అందుకుంది. ఇటీవల జరిగిన ప్రతి సమావేశంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్నారు. చివరికి ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరితే.. తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడిప్పుడే బాగుపడుతోందని.. కార్మికులు సమ్మెకు దిగితే నష్టం తీవ్రంగా వాటిల్లుతుందని వాపోయారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం బాగోలేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతున్నామని రేవంత్ రెడ్డి పదేపదే వ్యాఖ్యానిస్తున్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగో లేనప్పుడు.. అని హామీలు ఎవరు ఇవ్వమన్నారు? ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించమని ఎవరు చెప్పారు? నాడు అవుటర్ రింగ్ రోడ్డు ను లీజుకు ఇచ్చినప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితిని లెక్కలతో సహా వివరించారు. మరి అధికారంలోకి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలు మొత్తం అమలు చేయాలంటే డబ్బులు ఉండాలనే విషయం రేవంత్ రెడ్డికి తెలియదా.. అంటే అధికారం కోసం ఎన్ని హామీలైనా ఇస్తారా? చివరికి ఓట్లు వేయించుకొని ప్రజలను వెర్రివాళ్లను చేస్తారా? అంటూ రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.. ప్రతి సమావేశంలోనూ బడ్జెట్ పద్మనాభం లాగా లెక్కలు వేయడం.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్పడం.. పరిపాటిగా మారిపోయిందని.. రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హామీల అమలుపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు.



# కేబినెట్ రేసులో విజయశాంతి?



**హైదరాబాద్,మే 3, (వాయిస్ టుడే):** తెలంగాణ క్యాబినేట్ విస్తరణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కోల్డ్ స్టోరేజీలో పెట్టినా..నేతల ప్రయత్నాలు మాత్రం ఆగడం లేదు. ఎవరికి వారు ఆ అమాత్య పదవి కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా చట్టసభల్లో అడుగు పెట్టిన నేతలు సైతం మంత్రి పదవి కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు తెంగాణ కాంగ్రెస్ లో చర్చంతా తాజా ఎమ్మెల్సీ విజయశాంతి గురించే జరుగుతోంది. నెల రోజుల క్రితం పెద్దల సభ శాసనమండలిలో అడుగు పెట్టిన ఆమె..మంత్రి పదవిపై కన్నేశారన్న టాక్ విన్పిస్తోంది. ఎలాగైనా క్యాబినేట్లో స్థానం దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్నారట.తెలంగాణ కేబినెట్ లో ప్రస్తుతం సామాజిక సమీకరణాలు కొలిక్కి రాకపోవడంతో విస్తరణ అంశం వాయిదా పడింది. క్యాబినేట్ కూర్పులో ఖచ్చితంగా సామాజిక సమతుల్యం పాటించాలని పార్టీ హైకమాండ్ భావిస్తోంది. ఇదే అవకాశాన్ని అదునుగా భావిస్తున్న విజయశాంతి..అదే అస్త్రాన్ని సంధిస్తున్నారు. తెలంగాణలో బీసీలలో బలమైన సామాజికవర్గమైన ముదిరాజ్ వర్గానికి క్యాబినేట్ ఛాన్స్ ఇవ్వాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ ఒక్కరు మాత్రమే ఆ సామాజికవర్గానికి చెందిన వారు ఉన్నారు. క్యాబినేట్ విస్తరణ జరిగితే ఆయనకే పక్కా ఛాన్స్ అని అంతా భావించారు. కానీ ఇప్పుడు ఆల్ ఆఫ్ సడెన్గా రేసులోకి విజయశాంతి వచ్చారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ ఈక్వేషన్స్ తో పెద్దల సభలోకి విజయశాంతి అడుగు పెట్టారు. ఎమ్మెల్సీ అయినప్పటి నుంచి ఆమె క్యాబినేట్ లో చోటు కోసం కసరత్తు చేస్తున్నారు. అయితే అందుకోసం సామాజిక సమీకరణాల్లో భాగంగా విజయశాంతి కూడా ఇప్పుడు ముదిరాజ్ కోటాను ప్రస్తావిస్తోంది.చాలా కాలంగా రాజకీయాల్లో ఉంటున్నా.. ఇప్పటి వరకు ఏనాడు కూడా కులం అంశాన్ని ప్రస్తావించ లేదు. గతంలో మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేసినప్పుడు కులం కాలమ్ లో ఏ కులం పేరును ప్రస్తావించలేదు. ఆ తర్వాత ఎప్పుడూ కూడా ఆమె ఏ సామాజికవర్గం అనేది స్పష్టత ఇవ్వలేదు. కానీ ఇప్పుడు ఆల్ ఆఫ్ సడెన్గా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విజయశాంతి బీసీ వర్గంగా చెప్పుకున్నారు. ఇందులో ముదిరాజ్ సామాజికవర్గంలో అంతర్భాగంగా ఉన్న ఓ వర్గం తనదంటూ..ఆ కోటాలో తనకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరుతున్నారట.మొత్తం మీద తెలంగాణ రాజకీయాల్లో చాలా కాలంగా స్తబ్ధుగా ఉన్న విజయశాంతి ఒక్కసారిగా ఎమ్మెల్సీ పదవితో యాక్టివ్ పాలిటిక్స్ లోకి వచ్చారు. ఇప్పుడు ఏకంగా ముదిరాజ్ కోటాలో మంత్రిపదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే విజయశాంతి చేస్తున్న ప్రయత్నాలు ఏమేరకు ఫలిస్తాయనేది వేచి చూడాలి. ఆమె కోరుతున్నట్లు మంత్రివర్గంలో ఛాన్స్ ఇస్తారా లేదా అన్నది రానున్న రోజుల్లో తేలిపోనుంది.

# నేడే నీట్

**పాత పద్ధతిలోనే పరీక్ష.. రాష్ట్రం నుంచి 72,507 మంది**

**190 కేంద్రాల్లో.. రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహణ**



**హైదరాబాద్, మే 3:** దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత పరీక్ష (నీట్) ఆదివారం జరగనుంది. రెండు షిఫ్టుల్లో.. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు రెండో షిఫ్టులో పరీక్ష నిర్వహిస్తారు. ఈ ఏడాది తెలంగాణ నుంచి 72,507 మంది విద్యార్థులు నీట్‌కు హాజరుకాబోతున్నారు. రాష్ట్రంలో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్క – మిగతా 2వ పేజీలో

# 300 కోట్ల మేర పెట్టుబడులు

**ఫ్యూచర్ సిటీలో.. ఈ-సిటీ.. వేలాది మందికి ఉపాధి.. మరిన్ని స్థాపిస్తాం**

**మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి.. మంత్రిని కలిసిన సీఎస్ రామకృష్ణారావు**



**హైదరాబాద్, మే 3:** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం.. ఫ్యూచర్ సిటీలో ఎలక్ట్రానిక్ సిటీ(ఈ-సిటీ) ఏర్పాటు కానుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో టీజీఐఐసీ ఆధ్వర్యంలో ఇప్పటికే 310 ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ ఉత్పాదక క్లస్టర్ (ఈఎంసీ) ఉంది. ఇందులో పలు విదేశీ కంపెనీలు పరిశ్రమలను స్థాపించాయి. రావిర్యాలలోనూ 602 ఎకరాల్లో ఈఎంసీ క్లస్టర్‌ను – మిగతా 2వ పేజీలో

# రాజ్యాంగబద్ధంగా కుల, జనగణనచేస్తాం

**కుల గణన కాదు.. కులాల సర్వే చేశారు**

**దేశంలో మౌలిక వసతులకు రూ.లక్షల కోట్లు: కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, మే 3:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయలేదని, కులాల సర్వే మాత్రమే చేసింద ని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆ సర్వే కూడా తూతూమంత్రంగా ముగించిందని, బీసీలకు అన్యాయం చేసేలా ముస్లింలను బీసీ జాబితాలో చేర్చిందని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కులగణనను రాజ్యాంగం ప్రకారం, చట్ట ప్రకారం చేయాలని అన్నారు. తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా దేశంలో జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టనుందని తెలిపారు. ప్రతి వ్యక్తి దగ్గరికి, ప్రతి ఇంటికి వెళ్లి పారదర్శకంగా – 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 4 మే, 2025

# ప్రభుత్వ స్థలాల కబ్జాకు అడ్డుకట్ట

బంజారాహిల్స్‌లో ప్రభుత్వ స్థలాన్ని అధికారులు సకాలంలో గుర్తించారు: మంత్రి పొన్నం ప్రభాకర్



**బంజారాహిల్స్, మే 3:** రాష్ట్రంలో ప్రభుత్వ స్థలాల కబ్జాకు అడ్డుకట్ట వేసి.. ఆ స్థలాలను ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు చేపట్టారని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో షేక్‌పేట రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న 12 ఎకరాల భూమిని జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బంజారాహిల్స్ సర్వే నంబర్ 102/1లో ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. స్థల స్వాధీనంలో కొన్నిచోట్ల అవాంతరాలు వచ్చిన ప్పటికీ అధికారులు చాకచక్యంగా అధిగమించారని తెలిపారు. వివాదంలో ఉన్నది ప్రభుత్వ స్థలమని గుర్తించడంతోపాటు సకాలంలో స్పందించి ప్రహరీ ఏర్పాటు చ అధికారులను అభినందించారు. కార్యక్రమంలో షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. బంజారాహిల్స్ సర్వే నంబర్ 102/1లో ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. స్థల స్వాధీనంలో కొన్నిచోట్ల అవాంతరాలు వచ్చినప్పటికీ అధికారులు చాకచక్యంగా అధిగమించారని తెలిపారు. వివాదంలో ఉన్నది ప్రభుత్వ స్థలమని గుర్తించడంతోపాటు సకాలంలో స్పందించి ప్రహరీ ఏర్పాటు చేశారంటూ అధికారులను అభినందించారు. కార్యక్రమంలో షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇళ్ల వద్దకే కల్యాణలక్ష్మి చెక్కులు: తుమ్మల

**ఖమ్మం, మే 3:** కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులు ఇకపై ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవరంలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికారులు నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఆయా పథకాల చెక్కులు అందిస్తారని తెలిపారు. ఖమ్మం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన రూ.కోటి 63 లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, రూ.9.30 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేషన్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళితే ఆయా ప్రాంతాల్లోని సమస్యలు తెలుస్తాయని పేర్కొన్నారు.

# రైతుబీమా కిస్తీ కట్టరా?..

ఫిబ్రవరి ప్రీమియం మే నెల వచ్చినా చెల్లించలేదేం?

రూ.775 కోట్ల ప్రీమియం వెంటనే చెల్లించాలి: హరీశ్



**హైదరాబాద్, మే 3:** రైతుబీమాను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు ఏ కారణంతోనైనా రైతు మరణిస్తే, వారి కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన రైతుబీమాను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారుతున్నదని శనివారం ఎక్స్ వేదికగా విమర్శించారు. రైతుబీమా కోసం ఫిబ్రవరిలోనే చెల్లించాల్సిన రూ.775 కోట్ల ప్రీమియాన్ని మే నెల వచ్చినా చెల్లించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరి చూస్తుంటే రాష్ట్రంలో రైతుబీమా అమలు చేస్తున్నదా.. లేక అటకెక్కించిందా అంటూ అనుమానం వ్యక్తంచేశారు. వానకాలం రైతుబంధును ఎగ్గొట్టిన ప్రభుత్వం యాసంగి పంటకు మార్చి 31లోగా చెల్లిస్తామని చెప్పి తాత్సారం చేస్తూ ఈ పథకం అమలును ప్రశ్నార్థకం చేసిందని తెలిపారు. దేవుళ్లపై ఒట్టేసి మాట తప్పిందని అన్నారు. తాము వెంటపడితే సగం మందికి మాత్రమే చేసి మిగిలిన రైతుల ఉసురుపోసు కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలనను గాలికొదిలి గాలిమోటర్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి, మంత్రులకు రైతు కుటుంబాల కన్నీళ్లు కనిపించడంలేదా అని నిలదీ శారు. మూడు నెలల్లో మరణించిన 100 మంది రైతుల కుటుంబాలకు బీమా అంద కుండాపోతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధిత కుటుంబాలకు రూ. 5లక్షల చొప్పున చెల్లించాలని, వెంటనే ప్రీమియం కట్టాలని డిమాండ్ చేశారు.

# ప్రమాద బాధిత కుటుంబానికి కేటీఆర్ అండ

మలేషియాలో ఉన్న తండ్రి తిరుగు ప్రయాణానికి సాయం



**హైదరాబాద్, మే 3:** నిర్మల్ జిల్లాకు చెందిన విద్యార్థినులైన అక్కాచెల్లెళ్లు బాణావత్ మంజుల, అశ్వినీ శుక్రవారం ఆర్మూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఘటనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన శనివారం ప్రకటనలో తెలిపారు. ఉపాధి కోసం వెళ్లి మలేషియాలో ఉంటున్న ఆ పిల్లల తండ్రి బాణావత్‌రెడ్డిని రాష్ట్రానికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ అధికారులను ఆయన ఆదేశించారు. మలేషియాలోని భారత దౌత్యాధికారులతో సమన్వయం చేసి, ప్రయాణ అనుమతులు, టికెట్లు సహా అన్ని ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కాగా, సీసీఐ పత్తి కొనుగోళ్లలో అక్రమాలపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్‌ఎస్ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాగా, దేశవ్యాప్తంగా కుల గణనను శాస్త్రీయ ప్రమాణాలతో నిర్వహిస్తే సామాజిక న్యాయానికి విజయంగా నిలుస్తుందని బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# దోస్త్.. నోటిఫికేషన్ రెడీ

**హైదరాబాద్, మే 3, (వాయిస్ టుడే):** తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో 2025–25 విద్యాసంవత్సరం ప్రవేశాలకు సంబంధించి దోస్త్ నోటిఫికేషన్ మే 2న వెలువడింది. జూన్ 23 వరకు మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగనుంది. విద్యార్థులు మొదటి విడతలో రూ.200 చ లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇక రెండు, మూడో విడతల్లో రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. 21 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి, మే 10 నుంచి 22 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం ఇవ్వనున్నారు. విద్యార్థులకు మే 29న సీట్లను కేటాయించనున్నారు. అదేవిధంగా మే 30 నుంచి జూన్ 8 వరకు రెండో విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి, మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. రెండో విడత సీట్లను జూన్ 13న కేటాయించనున్నారు. ఇక చివరి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియను జూన్ 13 నుంచి 19 వరకు నిర్వహించి.. జూన్ 13 నుంచి 19 మధ్య వెబ్‌ఆప్షన్లు నమోదుచేసుకోవచ్చు. వీరికి జూన్ 23న సీట్లను కేటాయించనున్నారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తయిన తర్వాత జూన్ 30 నుంచి డిగ్రీ కాలేజీల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గత విద్యాసంవత్సరానికి సంబంధించి 'దోస్త్' ప్రవేశాల పరిధిలో రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో 1054 డిగ్రీ కాలేజీలుండగా, వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, నాన్ దోస్త్ కాలేజీలు 63 ఉన్నాయి. మిగిలినవి ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 3,86,544 డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం, బీసీఏ తదితర కోర్సుల్లోని సీట్లను దోస్త్ ద్వారా భర్తీచేస్తారు.




### దోస్త్ 2025 షెడ్యూలు..

మొత్తం మూడు విడతల్లో డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ చేపట్టనున్నారు. డిగ్రీలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం హానర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీబీఎం, బీసీఏతో పాటు ఇతర కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

### మొదటి దశ ప్రవేశాలు ఇలా..

- మే 3 నుంచి 21 వరకు దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించనున్నారు.
- రిజిస్ట్రేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించనున్నారు.
- విద్యార్థులకు మే 29న మొదటి విడత డిగ్రీ సీట్లను కేటాయించనున్నారు.

### రెండో దశ ప్రవేశాలు ఇలా..

- రెండో విడత దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మే 30 నుంచి జూన్ 8 వరకు కొనసాగనుంది.
- రెండో విడత వెబ్ ఆప్షన్లకు మే 30 నుంచి జూన్ 9 వరకు అవకాశం కల్పించనున్నారు.
- విద్యార్థులకు జూన్ 13న రెండో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.

### మూడో విడత ప్రవేశాలు ఇలా..

- దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ జూన్ 13న ప్రారంభంకానుంది.
- విద్యార్థులు జూన్ 19 వరకు దరఖాస్తులు సమర్పించాలి.
- చివరి విడత వెబ్ ఆప్షన్లకు జూన్ 13 నుంచి 19 వరకు నిర్వహించనున్నారు.
- విద్యార్థులకు జూన్ 23న మూడో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.
- జూన్ 30 నుంచి కళాశాలల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి.

# 300 కోట్ల మేర పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)
ఏర్పాటు చేయగా.. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీలు ఉత్పాదకతను ప్రారంభించాయి. కొత్తగా రానున్న ఈ–సిటీ మూడో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్ కానుంది. మహేశ్వరంలో ఇప్పటికే ఎల్‌ఈడీ టీవీల తయారీ కంపెనీ రేడియంట్ అప్లయన్సెస్ ద్వారా ఏటా 45 లక్షల యూనిట్ల ఉత్పత్తి జరుగుతుండగా.. 4 వేల మంది ఉపాధిపొందుతున్నారు. రూ.700 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన ప్రీమియర్ ఏజెన్సీస్ అనే కంపెనీ సౌర విద్యుత్తుకు సంబంధించి ఫలకాలు, ఇతర విడిభాగాలను ఉత్పత్తి చేస్తోంది. రూ.600 కోట్ల పెట్టుబడులతో వచ్చిన ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ కంపెనీ ఏటా 10 వేల ఎలక్ట్రిక్ బస్సులను తయారు చేస్తోంది. బిలిటీ ఎలక్ట్రిక్ సంస్థ ఆటో–రిక్షాలను తయారు చేస్తోంది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి జపాన్, అమెరికా, దక్షిణ కొరియాల్లో పర్యటించిన నేపథ్యంలో.. మరిన్ని ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రాష్ట్రానికి రానున్నాయి. అందుకు అనుగుణంగా ప్రభుత్వం మరిన్ని ఈఎంసీలను అభివృద్ధి చేయనుంది. ఈ–సిటీపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. భారీ ఉద్యోగాలకు అవకాశాలున్న ఎలక్ట్రానిక్స్ రంగాన్ని మరింత ప్రోత్సాహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు "వేర్వేరు ప్రాంతాల్లో మరిన్ని ఈఎంసీలను ఏర్పాటు చేస్తాం. ఈ రంగంలో పెట్టుబడులకు ముందుకువచ్చే ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలను అందజేస్తాం" అని వివరించారు.

### టెలికాం కంపెనీతో 2,500 కొలువులు

రూ.300 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన తైవాన్‌లోని సిరా నెట్‌వర్క్స్, తెలంగాణకు చెందిన టెలికాం కంపెనీ ఎల్‌సీజీసీ రిజల్యూట్ గ్రూప్ ప్రతినిధులతో మంత్రి శనివారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ రెండు కంపెనీల సంయుక్త ప్రాజెక్టుకు ప్రభుత్వం 10 ఎకరాలను కేటాయించనుంది. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ప్రతినిధులకు వివరించారు. ఈ తరహా పరిశ్రమల ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామని వివరించారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలిస్తామన్నారు. ప్రభుత్వం తరఫున ఆయా కంపెనీలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ రెండు కంపెనీలు 10 ఎకరాల్లో సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న పరిశ్రమ ద్వారా 2,500 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని శ్రీధర్‌బాబు చెప్పారు. ఇక్కడ 5జీ నెట్ వర్క్స్, మల్టీ లేయర్ నెట్ వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్లు తదితర టెలికాం ఉత్పత్తులను తయారు చేస్తారన్నారు. ఈ పెట్టుబడితో భారత్–తైవాన్ మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో టీజీఐఐసీ సీఈవో మధుసూదన్, టీ–ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, సిరా నెట్‌వర్క్ ప్రతినిధులు చ యాన్, జాయ్ భట్టాచార్య, డౌగియాస్, ఎల్‌సీజీసీ రిజల్యూట్ గ్రూప్ ప్రతినిధులు రణ్వీందర్ సింగ్, సభర్వాల్ పాల్గొన్నారు.

### త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ

రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కొత్త ఊపిరినిచ్చేలా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని త్వరలో స్థాపించనున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు పునరుద్ఘాటించారు. శనివారం తనను కలిసిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ.. క్రీడల పరంగా ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా క్రీడా అకాడమీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతకు శిక్షణ, అవకాశాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. ఇటీవల తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు సలహాదారుడిగా నియమితులైన కొసరాజు లక్ష్మణ్‌కు, మీడియా కో–ఆర్డినేటర్‌గా నియమితుడైన వెంకట రమణారెడ్డికి మంత్రి నియామక పత్రాలను అందజేశారు. తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీధర్‌బాబు బాధ్యతలను నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. సమావేశంలో బ్యాడ్మింటన్ సంఘం ప్రొటోకాల్ సమన్వయకర్త యూవీఎన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలి: సీఎస్‌కు మంత్రి శ్రీధర్‌బాబు సూచన

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను స్వీకరించిన రామకృష్ణారావు శనివారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎసకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి.. ప్రభుత్వ ప్రాథమ్యాలకు అనుగుణంగా పనిచేసేలా అధికార యంత్రాంగాన్ని ముందుకు నడిపించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులందరికీ చేరేలా చూడాలన్నారు.

# రాజ్యాంగబద్ధంగా కుల, జనగణన చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)
కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశ అభివృద్ధిని వేగవంతం చేయడంలో రోడ్లు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, టెలీ కమ్యూనికేషన్ రంగాల అభివృద్ధి కీలకమని పేర్కొన్నారు. దేశంలోని 90 శాతం జిల్లాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం రూ.లక్షల కోట్లను ఖర్చు చేస్తోందని వివరించారు. వాజ్‌పేయి హయాంలో ప్రారంభమైన స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టుల ప్రేరణతో మోదీ ప్రభుత్వం అనేక రాష్ట్ర రాజధానులను, జిల్లా కేంద్రాలను జాతీయ రహదారులతో ం చేస్తోందన్నారు. అప్పట్లో స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టుల విధానాన్ని కొన్ని పార్టీలు హేళన చేశాయని తెలిపారు. తెలంగాణలో 2014లో 2,500 కి.మీ. పొడవైన జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కి.మీ.కు పెరిగాయని వెల్లడించారు. పదేళ్లలో రూ.1,25,485 కోట్లను జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టుల కింద తెలంగాణలో 4,500 కోట్లతో 136 కి.మీ. మేర పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారంరాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. ఇందులో రూ.4,590 కోట్లతో 138 కి.మీ. మేర చేపట్టిన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, రూ.826 కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులకు భూమి పూజ కార్యక్రమాలు ఉంటాయని కిషన్‌రెడ్డి వివరించారు.

# నేడే నీట్

(మొదటి పేజీ తరువాయి)
హైదరాబాద్‌లోనే 62 పరీక్షా కేంద్రాలుండగా.. 26 వేల మంది ఇక్కడే పరీక్ష రాయనున్నారు. గత ఏడాది ఉత్తరాది రాష్ట్రాల్లో నీట్ ప్రశ్నపత్రాలు లీకైన నేప?థ్యంలో.. కేంద్ర ప్రభుత్వం ఈసారి ప్రభుత్వ కేంద్రాల్లో మాత్రమే పరీక్ష నిర్వహిస్తోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. పరీక్షా కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు.

### పాత పద్ధతిలోనే పరీక్ష

కోవిడ్‌కు ముందు నీట్‌లో.. ఒక్కో సబ్జెక్టు నుంచి 45 ప్రశ్నల చొప్పున నాలుగు సబ్జెక్టుల (ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ) నుంచి మొత్తం 180 ప్రశ్నలు ఇచ్చేవారు. అన్నింటికీ జవాబివ్వాలి. కోవిడ్ తర్వాత మార్పులు చేశారు. ఒక్కో సబ్జెక్టు నుంచి 50 ప్రశ్నలు ఇస్తున్నారు. ఇందులో సెక్షన్–ఏ కింద ఉండే 35 ప్రశ్నల్లో అన్నింటికీ జవాబు రాయాలి. సెక్షన్–బీలోని 15 ప్రశ్నల్లో ఏవైనా పదింటికి జవాబు ఇవ్వాలి. అంటే మొత్తంగా 200 ప్రశ్నల్లో.. 180 ప్రశ్నలకు జవాబులు రాయాలి. కానీ ఈ ఏడాది నుంచి తిరిగి పాత విధానాన్ని అమలు చేస్తున్నారు. మొత్తం 180 ప్రశ్నలు ఇస్తే.. అన్నింటికీ జవాబులు రాయాల్సి ఉంటుంది.

# దేశం గర్వించేలా యంగ్ ఇండియా పాఠశాలలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**బోనకల్, మే 3:** దేశం గర్వించే స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం లక్ష్మీపురం రెవెన్యూ పరిదిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి ఆయన భూమిపూజ చేశారు. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు కోసం ప్రభుత్వం రూ.21వేల కోట్ల నిధులను మంజూరు చేసిందని చెప్పారు. అన్ని రాష్ట్రాలకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

## - ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- హైదరాబాద్ నుంచి యాదాద్రి, వరంగల్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉప్పల్ సమీపంలో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ (ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్) నిర్మాణాన్ని ప్రారంభించింది.కానీ ఈ ప్రాజెక్టు పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం సహాయనిరాకరణ కారణంగా తీవ్ర జాప్యం ఏర్పడిందని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తెలిపారు శనివారం నాడు ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి ర్యాలీగా బయలుదేరి తమ నిరసనను తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం నితిన్ గడ్కరీ స్వయంగా మంజూరు చేసిన ప్రాజెక్టు ఇది.అంతేకాకుండా, గడ్కరీ ఏ స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు కూడా ఇదే.ప్రధాని నరేంద్ర మోదీ ఉప్పల్ అభివృద్ధికి రూ. 600 కోట్లు కేటాయించారు.కేంద్రం రూ. 600 కోట్లు ఇవ్వగా, జీహెచ్ఎంసీకి అవసరమైన స్ట్రీట్ లైట్స్, వాటర్ లైన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరేళ్లు ఆలస్యం చేసింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ సహాయనిరాకరణకు ఉదాహరణ.ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం అనుమతులు ఇచ్చే సమయంలో, భూసేకరణను 6 నెలల లోపు పూర్తి చేయాలని షరతుతో శంకుస్థాపన జరిగింది.కానీ అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పలు రంగాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారు:కరెంట్ స్తంభాలు తొలగించడంలో జాప్యంసీవరేజ్ లైన్లు తొలగించడంలో అలసత్వంవాటర్ పైపులైన్ల విషయంలో నిర్లక్ష్యంనష్టపరిహారం చెల్లింపులో జాప్యంగతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ ఈ పనులకు సహకరించలేదు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మొద్దునిద్ర వహిస్తూ ఉప్పల్ జంక్షన్ అభివృద్ధిలో జాప్యం చేస్తోంది.గతంలో మంత్రి కేటీఆర్‌ను నిలదీసిన తర్వాతే ఉప్పల్‌లో కొన్ని స్తంభాలు, ఇతర కట్టడాలు తొలగించబడ్డాయి.మే 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హైదరాబాద్ వస్తున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఒత్తిడి తెచ్చి, ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చి, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే పూర్తిచేయాల్సిన అవసరం ఉంది.ఉప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు గొరిగే కృష్ణ రావుల బాలకృష్ణ గౌడ్ శ్రీనివాస శర్మ దేవసాని బాలచందర్ బొంగు రమేష్ గౌడ్ రెడ్డి గారి దేవేందర్ రెడ్డి రేవు నరసింహ కొల్లు బాల్ రాజ్, ఏసూరు యాదగిరి పోతగోని గోపాల్ గౌడ్ బిజెపి డివిజన్ అధ్యక్షులు రాం ప్రదీప్, సంతోష్ గుప్తా, శాంతి కిరణ్, సంధ్యారెడ్డి, బోరంపేట మురళి, వర్కల రాజేందర్ గౌడ్, ఉప్పు శంకర్, రాము యాదవ్ సంఘీ స్వామి చంద్రయ్య జ్యోతి మేనక తదితరులు పాల్గొన్నారు.



## మణికొండలో ఆర్యవైశ్య ఆఫీసర్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం

రాజేంద్ర నగర్ 3 మే (వాయిస్ టుడే): బొడ్డు శ్రీధర్ మరియు మహిళా విభాగ అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేసినటువంటి స్రవంతి గారి కార్యక్రమానికి, రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత., మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.. టిపిసిసి ( %ూజజ%) ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్, వ్యాపారవేత గందె సుధాకర్ గుప్తా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నేత రాజేంద్రనగర్ నియోజకవర్గం నివసిస్తున్నటువంటి ఆర్యవైశ్య సోదరుల కోరిక మేరకు మణికొండలో వెయ్యి గజాలకు తగ్గకుండా వాసవి మాత అమ్మవారి గుడి కోసానికి భూమి కేటాయించడానికి తన వంతుగా మద్దతు ప్రకటిస్తానని తెలియజేయడం జరిగింది.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కూడా ఇప్పటికే వాసవి మాత దేవాలయానికి సహకరించడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కళ్ళు చేత గుర్తు మాట్లాడుతూ ధనవంతుగా కూడా ప్రభుత్వంతో మాట్లాడి ఆర్యవైశ్యులకు మణికొండలో వాసవి మాత అమ్మవారి గుడి సాధన కోసం ప్రభుత్వంతో కూడా మాట్లాడి ఇప్పిస్తాను అని తెలియజేశారు.. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఒక అమ్మవారి గుడి కట్టాలని సంకల్పం అని తెలియజేశారు. మరియు ముఖ్యంగా ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం దూళిపాల మరియు అవపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ , మరియు అవపా రాష్ట్ర కార్యవర్గం మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 3 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ని మంజూరు చేయించారు . కావున బాచుపల్లి వాసులు కమ్మరి దామోదర్ - రూ . 21,000/- , 131 డివిజన్ డీ నగర్ వాసులు మంగలి ఈశ్వరమ్మ రూ . -42,500/- , 130 డివిజన్ హమీద్ బస్తి వాసులు ఒంటేరు చంద్ర శేఖర్ రెడ్డి -రూ . 60,000/-, సూరారం వాసులు జ్యోతి - రూ . 60,000/-, 128 డివిజన్ చంద్ర నగర్ వాసులు బార్ల శిరీష రెడ్డి రూ -60,000/- , 125 డివిజన్ గాజులారామారం వాసులు గోమారం రాజి రెడ్డి రూ -60,000/-సీఎంఆర్ఎఫ్-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధి దిశగా నూతన సంక్షేమ సంఘం పనిచేయాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ మే 3(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి "మధురా నగర్" నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య సంక్షేమ సంఘాలు వారధిగా ఉండాలని, కాలనీ అభివృద్ధి దిశగా నూతన సంక్షేమ సంఘం పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు హేమంత్ రావు, ఉపాధ్యక్షులు మద్దయ్య, శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకయ్య, సంయుక్త సెక్రటరీ, కోశాధికారి కోటి రెడ్డి, సంయుక్త కోశాధికారి నవీన్ కుమార్, సభ్యులు వెంకట శాస్త్రి, అప్పల కె.ఆర్., పేరు భాషా షేక్, బి.రాజేశం, పి. చైతన్య, భరత్ కుమార్, జెవిపిస్, గోపీచంద్, సత్యబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

### కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్త పోరాటానికి పిలుపు

కుత్బుల్లాపూర్ మే 3(వాయిస్ టుడే): ఐ ఎన్ టి యు సి 78ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు కార్మికుల రాజ్యం కాంగ్రెస్తోనే సాధ్యం ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ జగదీర్ గుట్ట ఐ ఎన్ టి యు సి ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మిక సంఘం 78వ ఆవిర్భావ వార్షికోత్సవాలను బాలాజీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ర్యాలీ నిర్వహించి జగదీర్ గుట్ట కమాన్ వద్ద ఐఎన్టీయూసీ జెండాను ఐ ఎన్ టి యు సి%అ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ఆవిష్కరించి మాట్లాడుతూ 1947 మే 3న మహాత్మ గాంధీ జవహర్లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో భారతదేశ కార్మికులకు సంఘం ఉండాల నీ స్థాపించి మొదటి జాతీయ అధ్యక్షులుగా గుల్జార్ నంద నిర్వహించారు స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశ వ్యవసాయ పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని అనేకమైన కంపెనీలను చిన్న పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసి కార్మికులకు ప్రత్యేక చట్టాలు ఉండాలని 75 చట్టాలను తయారు చేసిందని భారతదేశ కార్మికుల పక్షాన ఉద్యమాలు నిర్వహించి చట్టాలు తెచ్చిందని అన్నారు 78 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న చట్టాలను బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ చట్టాలను రద్దు చేసిందని చట్టాలు నాలుగు భాగాలుగా విభజించి యజమాన్యాలకు అనుకూలంగా కార్పొరేషన్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చిందని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై భారతదేశంలోని కార్మిక సంఘాలను కలుపుకొని పోరాడుతామని అన్నారు నాలుగు కోడులు రద్దు చేసే వరకు ఉద్యమిస్తా మనీ జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తిగారు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలను కలుపుకొని ఢిల్లీలో ఆందోళన చేయనున్నమని దేశ వ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ జాతీయ ఆర్గనైజర్ కార్యదర్శి నడిమింటి నాగరాజు బాలాజీ చంద్రయ్య ఆరోగ్య రెడ్డి శ్రీధర్ రెడ్డి ర్యాలీలో పాల్గొని ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు.

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరితగతిన అయ్యేలా చూడాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఉప్పల్ బిజెపి వాసులు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ విషయంలో కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ని శనివారంరోజు కలిసి ఉప్పల్ ఎలివేటెడ్ కారిడా విషయంలో పనులు వేగవంతం చేయాలని బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి,డివిజన్ అధ్యక్షులు మరినేని ఫణిందర్, బిజెపి సీనియర్ నాయకులు తీగ విఠల్ రావు ముదిరాజ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,అడపు రమేష్ ఉప్పల్ స్థానికులు నరసింహారావు, వెంకటయ్య గౌడ్, శివయ్య తదితరులు కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. దానికి స్పందించిన కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి పనులు వేగవంతం చేపిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



## ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధికి భారీగా నిధులు.. రూ. 27 కోట్లతో అభివృద్ధి సుందరీకరణ పనులు

### - ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

### పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్లోని నల్లచెరువు అభివృద్ధికి భారీగా నిధులు మంజూరైనట్టుగా కార్పొరేటర్ మందుములరజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో చెరువు అభివృద్ధికి, సుందరీకరణ పనులకు రూ.27 కోట్ల నిధులు మంజూరు చేసినట్టుగా చెప్పారు. శనివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులతో కలిసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉప్పల్ లోని నల్ల చెరువు ఒకవైపు కబ్జాలతోనూ, మరోవైపు కలుషిత జలాలతో ప్రమాదకర పరిస్థితి ల్లో ఉంది.దీనిని గ్రహించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో పాటు చెరువు అభివృద్ధి, సుందరీకరణకు కావాల్సిన రూ .27 కోట్ల నిధులను మంజూరు చేయించారు. మొదటి విడతలో చెరువు లో అభివృద్ధి పనులను చేపట్టనున్నారని రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఇందుకు 9.9 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చెరువులో లోకి మంచినీరు వచ్చే విధంగా చూడటం,చెరువులో ఉన్న పూడికను తొలగించడం, చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ పరిరక్షించడం, తూమును నిర్మించడం, తదితర పనులను చేపట్టనున్నట్టుగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో హైడ్రా డీఈ నాగరాజు, ఏఈఈ సత్యబాబు, తహశీల్దార్ సత్యబాబు యూనిస్, మరియు కాంగ్రెస్ నాయకులు బాకారం లక్ష్మణ్ లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి , సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్, అలుగుల అనిల్ కుమార్, బొమ్మాజీ రత్నం, విజయలక్ష్మి, మోహన్ నాయక్, నాగు నాయక్, నాగూర్ భాష, విజయ్, ట్రైలర్ సత్తి, సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రసూల్, ఉషాల్ తదితరులు పాల్గొన్నారు.



## పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

### కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ మే 3(వాయిస్ టుడే): మాజీ మేయర్, పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థాన ఆలయ చైర్మన్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి , సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన 12వ డివిజన్ సీనియర్ నాయకులు, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 లో ఈనెల 9 నుండి 12 వరకు నిర్వహించే శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి స్వామి వారి దేవస్థానం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవము, శ్రీ లక్ష్మీ గణపతి ప్రతిష్ఠా మహోత్సవం,మరియు శివాలయ శంకుస్థాపనం వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి,సభ్యులు మరియు నాయకులు వెంకటేష్, బట్ట మురళీ, గాలి శ్రీనివాస్, లడ్డూ, గోల్కొండ శ్రీను,చంద్రమౌళి,మల్లేష్ యాదవ్,ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 4 మే 2025




## ముగిసిన శ్రీలంక ఇంటర్నేషనల్ స్టడీ టూర్

### తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.నర్సింగరావు

హైదరాబాద్ : మే 03 ( వాయిస్ టుడే ) శ్రీలంకలో తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ స్టడీ టూర్ 28 ఏప్రిల్ నుండి మే 3 వరకు నిర్వహించినట్లు తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జ్ఞానం పెంపొందించుకునేందుకు ఇలాంటి టూర్ లు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ టూర్ లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు టూర్ ముగించుకొని కొలంబో విమానాశ్రయం నుంచి శనివారం హైదరాబాద్ చేరుకున్నట్లు తెలిపారు. ఈ టూర్ లో కోశాధికారి కె.హుస్సేన్ వల్లి, ఉపాధ్యక్షులు కెవి.రమణ మూర్తి, బి.దుర్గా ప్రసాద్ రావు, జాయింట్ సెక్రటరీ జి.నాగరాజు, సీనియర్ సభ్యులు ఎస్.రామారావు, ఎ.రమేష్ బాబు, షేక్ అజాజ్, టి.వి.సుబ్బారావు, వై.సమ్మయ్య తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.



## ఓల్డ్ బోయిన్పల్లిలో పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముద్దం నరసింహ యాదవ్

కంటోన్మెంట్: మే 3 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఓల్డ్ బోయిన్పల్లి భాగ్యశ్రీ గార్డెన్ లో ప్రారంభమయ్యాయి. కూకట్ పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు తో పాటు స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై ఈ పోటీలను ప్రారంభించారు . మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సహకారంతో తెలంగాణ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివంగత పవర్ లిఫ్టర్ బాలరాజు యాదవ్ జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సబ్ జూనియర్,జూనియర్, సీనియర్, మహిళలు పురుషుల విభాగాలలో పోటీలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. దేహదారుడ్యానికి, ఆరోగ్యానికి పవర్ లిఫ్టింగ్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. పవర్ లిఫ్టింగ్ నేర్చుకోవడంలో ఎంతో శ్రద్ధ అవసరమని, పవర్ లిఫ్టర్లకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన వెల్లడించారు. హైదరాబాదు నగరంలో అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టర్లు ఉన్నారని వారి ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పవర్ లిఫ్టర్లు పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రవి సింగ్ తో పాటు పలువురు ప్రముఖ పవర్ లిఫ్టర్లు మరియు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వివాహ వార్షికోత్సవ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

ఖమ్మం, మే 3( వాయిస్ టుడే ): వాసవి క్లబ్ గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు జయలలిత పెండ్లి రోజు సందర్భంగా శనివారం ఉదయం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వారి దంపతులకు ఆశీర్వచనం అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆఫీసులో జిల్లా క్యాబినెట్ తరఫున గవర్నర్ దంపతులకు సన్మానం చేసి అనంతరం గవర్నర్ దంపతుల చేతుల మీదుగా పదవ తరగతి పరీక్షలలో అత్యున్నత మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున స్కాలర్షిప్లను అందించి ఆ తర్వాత గాంధీచౌక్ లో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ

కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ గోళ్ళ రాధాకృష్ణమూర్తి, గుంటుపల్లి దివాకర్ గుప్తా, మాశెట్టి వరప్రసాద్, గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వసుమర్తి చందర్రావు, రీజియన్ చైర్మన్ కొత్తూరు రమేష్, కొంకిమళ్ళ మృత్యుంజయ రావు, బూర్లె పుల్లారావు, యర్రం రామకృష్ణ కడవెండి విశ్వనాథ్ గుప్తా, క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్రావు, ఆకుల సతీష్, వెచ్చా హరిబాబు, ఆత్మకూరు రామారావు, సుగల శ్రీహరి, కొదుమూరి మోహన్ రావు, రాయపూడి జయరాం, వేముల శశికళ, బుద్ధా శ్రీదేవి, గన్నారపు వాసవి,కొదుమూరి భద్రయ్య వల్లాల యుగంధర్, రాయపూడి రవికుమార్, యడమకంటి రామారావు, బిక్కుమల్ల ప్రదీప్ కుమార్, సోమా రవీందర్, అన్ని క్లబ్బుల కార్యవర్గాలు వాసవీయన్ సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది

**అధిక శాతం ఉన్న బీసీలకు పూర్తి న్యాయం చేకూరె అవకాశం ఉంది జనసేన నాయకుడు**

**జనసేన నేత ప్రేమ్ కుమార్**



కూకట్ పల్లి, మే 3(వాయిస్ టుడే) : కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం లేదంటే కులగణన పై తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక ఘట్టం అని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. మోదీ ప్రభుత్వ చారిత్రాత్మక కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణలో భాగంగా కుల గణన నిర్ణయం సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న ప్రత్యేకించి బీసీలకు సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి, దేశ సామాజిక బలాన్ని బలోపేతం చేసే దిశగా గొప్ప ముందడుగు అని అన్నారు. చరిత్రలో చివరిసారిగా కుల గణన 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించింది. అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు, గిరిజనాల గణన తప్ప, ఇతర కులాలపై అధికారిక గణన జరగలేదు. వాస్తవిక డేటా లేకపోవడం వల్ల అనేక దశాబ్దాలుగా ఓ బి సి లు సహా అనేక వర్గాలకు సరైన విధానాలు రూపొందించడంలో అంతరాయం ఏర్పడింది. 94 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు, నిదర్శనం.కుల గణనపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడం అవసరం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరచుగా కుల గణనను రాజకీయ నినాదంగా వాడింది. అధికారంలో ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి కుల గణన చేపట్టడంలో విఫలమైంది. 2010లో యుపీఏ హయాంలో కేవలం సర్వే మాత్రమే నిర్వహించి, సేకరించిన డేటాను పూర్తిగా విడుదల చేయలేదు. పారదర్శకత లేకుండా వ్యవహరించారు. ఎన్డీఏ ప్రభుత్వ దృష్టికోణం స్పష్టంగా ఉంది %-% వాస్తవిక డేటా ఆధారంగా సంక్షేమ పథకాలు రూపొందించాలి, సామాజిక న్యాయం కల్పించాలి. కుల గణన ద్వారా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుంది. అవసరమైన వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం, వనరుల పంపిణీ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ చేసినట్టు అయోమయం, విభజన కలిగించే ప్రయత్నాలు బీజేపీ చేయదు. ఐక్యత, పారదర్శకత, అందరికీ అభివృద్ధే మా లక్ష్యం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% రిజర్వేషన్ అమలు చేసి, సామాజిక సమరసతను కాపాడిన ఘనత మోదీ ప్రభుత్వదే అని అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమైనది, ధైర్యమైనది. ఇది వెనుకబడిన వర్గాలను శక్తివంతం చేస్తుంది, దేశ సామాజిక, ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వార్థం, నిర్లక్ష్యాన్ని ప్రజలకు బహిర్గతం చేస్తుంది. అన్ని రాజకీయ పార్టీలూ దేశ నిర్మాణ దృక్పథంతో ఈ నిర్ణయానికి మద్దతివ్వాలని కోరారు.

## అన్ని ప్రాంతాల అభివృద్దే టార్గెట్

### ఎంపీ రఘురాం రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం , మే 3 ( వాయిస్ టుడే ): అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తో%శీ%దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని 7వ డివిజన్ లో వరద కాలువ నిర్మాణానికి, 49వ డివిజన్ లో రూ. 50 లక్షలతో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో.. మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికా ప్రకారం.. విశాలమైన రోడ్లు, మెరుగైన డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. తమ ప్రాంతాల్లోని ప్రజలంతా.. ఇలాంటి అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో.. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొంగల సత్యనారాయణ, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, దీపక్ చౌదరి, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### – యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– సంస్థాన్ నారాయణపురం మండల కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని,అకాల వర్షాలు దృష్టిలో పెట్టుకొని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ట్యాబ్ ఎంట్రీలు సకాలంలో నమోదు చేయాలి.శనివారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుడి మల్కాపురం లో గల పి.ఎ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును కలెక్టర్ కలియ తిరిగి పరిశీలించారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ధాన్యాన్ని పరిశీలిస్తూ, తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ట్యాబ్ ఎంట్రీలు ఎప్పటికపుడు నమోదు చేయాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్టపోవడానికి వీలు లేదని, దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం విక్రయించుకోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకొని పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తక్షణమే మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అకాల వర్షాలు పడుతున్నందున కేంద్రం నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



## న్యూ లక్ష్మీపురంలో సీసీ రోడ్డుకి శంకుస్థాపన

ముదిగొండ మండలం మే 3 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు మరియు ఖమ్మం జిల్లా పార్లమెంటు మాజీ సభ్యులు నామా నాగేశ్వరరావు ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది ఆర్ ఎండ్ బి రోడ్డు నుండి గుదిమళ్ల వెళ్ళే తారు రోడ్డు వరకు సిసి రోడ్డు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో యూడిసి చైర్మన్ పాల్వంచ ధర్మానాయుడు, నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు

ముదిగొండ మండలం మే 3 వాయిస్ టుడే : శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహారీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు.అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతతో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి,మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ కెవికె. శ్రీనివాస రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై అపోహ, అనవసర ఆందోళనల వల్ల పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం

**వక్ఫ్ సవరణ బిల్లుతో మైనారిటీ మహిళలు, చట్టపరమైన వారసులకు హక్కులు.**

**ఒకే చట్టం, న్యాయం, రాజ్యాంగం వర్తించకుండా వక్ఫ్ కి సర్వ హక్కులు ధారబోసిన కాంగ్రెస్.**

**వక్ఫ్ పై సవరణలుతెచ్చి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మోడీ సర్కార్.**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర.**



మాణకొండూర్ , మే 03(వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమని, అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తు పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. మానకొండూరు బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంలో ఏ విషయంలో అన్యాయం జరిగిందో చెప్పకుండా, మొత్తం సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేద ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్ఫ్ బోర్డు తో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని, అందుకే సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. భారతదేశంలో డిఫెన్స్ కు18 లక్షల ఎకరాలు, రైల్వే కు 12 లక్షల ఎకరాలు, వక్ఫ్ కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లక్షల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్ఫ్ బోర్డు, లక్షల కోట్ల ఆస్తి ,సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. 1954, 1995, 2013లలో దేశానికి ప్రధానులుగా పని చేసిన నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లు వక్ఫ్ కు సర్వ హక్కులు అధికారాలు కట్టబెట్టి , మత ఆస్తుల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక కోర్టును కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ వక్ఫ్ కి సర్వక్కులు దార పోయడం శాపంగా మారాయన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం భూములు క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్ లు చట్టబద్ధంగా జరగాలని చట్టం ఉంటే , వక్ఫ్ కు మాత్రం ఆ చట్టం వర్తించకుండా పోయిందన్నారు.

చట్టం, న్యాయం, ఒకే రాజ్యాంగం ఉండాల్సిన దేశంలో వక్ఫ్ విషయంలో లేకపోవడం దారుణమన్నారు. ఒకసారి వక్ఫ్ వక్ఫ్ బోర్డు తమదే భూమి అని డిక్లేర్ చేసిన, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఆ స్థలం వక్ఫ్ బోర్డుకి చెందుతుందన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్ఫ్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్తో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యేస్థితి వక్ఫ్ కు అధికారం కల్పించారని, దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు.

ప్రపంచంలో ఉన్న ఏ ముస్లిం దేశంలో కూడా వక్ఫ్ లాంటి చట్టం లేదనీ, కానీ కాంగ్రెస్ మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వక్ఫ్ బోర్డుకు సూపర్ పవర్స్ ఇచ్చి దేశంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేశంలో వక్ఫ్ ల్యాండ్ లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రతి గ్రామంలో వక్ఫ్ భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వక్ఫ్ భూములు ఎవరి చేతిలో ఉన్నాయని విషయంపై, లక్షల కోట్ల విలువచేసే భూములు కలిగి, కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన వక్ఫ్ బోర్డు వ్యవహారాలు సక్రమంగా లేకుండా, పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, ఎవరికి జవాబుదారీగా ఉండడం లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్ పై (సవరణ) చట్టం 2025 ప్రవేశపెట్టిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని, సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు, పారదర్శకత, డిజిటలైజేషన్, అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యలతో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్ఫ్ కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్ఫ్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్ఫ్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్ఫ్ పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మూడెత్తుల మల్లేశం, కమిటీ మెంబర్ల తో కలిసి మీడియా సమావేశం

ఇల్లందకుంట మే 3 (వాయుస్ టుడే): ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మూడెత్తుల మల్లేశం కమిటీ మెంబర్ల తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందకుంట మండలం రిపోర్టర్ గా మూడెత్తుల శివకుమార్ అనే వ్యక్తి తన సొంత లాభం కోసం అతను చేస్తున్న సూర్యా పేపర్లో రాచపల్లిలోని ఇందిరమ్మ కమిటీని కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడానికి వార్తలు రాస్తున్నాడు అని , నిజానికి నిజమైన ఇందిరమ్మ లబ్ది దారుల పేర్లు ఇంకా లిస్టు ఫైనల్ కాలేదు అని, అది అధికారుల పర్యవేక్షణలో ఉంది ఒక బూత్ కి తొమ్మిది మంది సభ్యుల పేర్లు నమోదు చేశారు అలా రాచపల్లిలో రెండు బూతులు ఉన్నవి రెండు బూతులకి 18 మంది ఇంద్రమ్మ లబ్ధిదారులు వాటిని ఇందిరమ్మ కమిటీ ఫైనల్ గా సెలెక్ట్ చేసి పంపించడం జరిగింది అధికారులు వచ్చి ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంటికెళ్లి వాళ్ళ స్థితి గతులను ఆలోచించి సెలెక్ట్ చేయడం జరుగుతుంది ఏది జరగకుండా ఏదో పాత లిస్టు తీసుకొచ్చి అతనికి ఇందిరమ్మ ఇల్లు రాలేదు అనే ధోరణిలో ఇలా రాస్తున్నాడు కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తున్నాడు. ఇందిరమ్మ కమిటీని డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపణలు చేస్తున్నాడు. ఇందిరమ్మ కమిటీ వాళ్లు లబ్ధిదారుల దగ్గర ఒక్క రూపాయి తీసుకున్నట్టుగా నిరూపిస్తే ఇందిరమ్మ కమిటీని రద్దు చేస్తాం అలాగే కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేస్తా అతను నిరూపించిన ఎడల శివకుమార్ అనే వ్యక్తి మీద మేము పరువు నష్టం దావేయడం జరుగుతుంది అలాగే క్రిమినల్ కేసు కూడా పెట్టడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మూడెత్తుల మల్లేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అరెల్లి మోహన్. బెల్లం ఐలయ్య . మోత్కూరి రాజు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ దంపతులు




వరంగల్ ( వాయిస్ టుడే ) మే 03 : గ్రేటర్ వరంగల్ 28 డివిజన్ పిన్నవారి వీధి బాగ రద్దిగా ఉండే ప్రాంతంలో వివిధ అవసరాల కోసం వచ్చే వ్యాపారస్తులు ,బాటసారుల కు చల్లని నీరు అందించడం కోసం శనివారం నాడు కార్పొరేటర్ గందే కల్పన నవీన్ చలివేంద్రన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ కల్పన నవీన్ మాట్లాడుతూ వేసవి కాలం ఎండలు మండి పోతు పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహార్తిని తీర్చాలని ఉద్దేశంతో డివిజన్లో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గందే తలాంక్,భువన్,కొత్తపెల్లి రాజేష్, కళ్యాణ్,ఉప్పుల అనిల్,తంగేళ్ళ పెల్లి శ్రీనివాస్, ఇంద్ర విహారి, అఖిల్,రాము, శివ పాల్గొన్నారు

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు**



హుజురాబాద్ మే 3 (వాయిస్ టుడే): పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా వచ్చిన నమిండ్ల శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి తెలిపారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్స్ లో హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నిర్మాణ,సంస్థాగత సమావేశానికి వారు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని పార్టీని నిర్మాణ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలి,సంస్థాగతంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కార్యకర్తలకు వివరించారు. గడచిన కాలంలో ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధిస్తుందని ఇదే విధానాన్ని కొనసాగిస్తూ కార్యకర్తలు మరింత కష్టపడి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,భగవాన్ రెడ్డి,అన్ని మండలాల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,మహిళా పట్టణ, మండల అధ్యక్షురాలు,మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, ఇళ్ళంధకుంట, హా నుమాన్ దేవాలయాల చైర్మన్లు, డైరెక్టర్లు, సొసైటీ చైర్మెన్లు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యుఐ,బ్లాక్ కాంగ్రెస్, కాంగ్రెస్ సేవాదళ్,సోషల్ మీడియా ఇంచార్జిలు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## వినూత్నంగా పెళ్లి రోజు వేడుక మానవత్వం చాటుకున్న నారపరెడ్డి

ముదిగొండ మండలం మే 3 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని గంధసిరి గ్రామానికి చెందిన వాచేపల్లి నారపరెడ్డి శనివారం 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా గోకినేపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు జొన్నలగడ్డ సాయి సుధా అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతుందని సదరు వికలాంగుల ద్వారా సాయం కోరగా తెలుసుకొని కాలుకి ఆపరేషన్ నిమిత్తం 5000 రూపాయలను వారి కుటుంబానికి తోటి వికలాంగుల ద్వారా అందజేశారు ఈ సందర్భంగా వికలాంగులు వారి కుటుంబం నారపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే అధికారిక కార్యక్రమమా..... కాంగ్రెస్ పార్టీ సమావేశమా...

**ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో సభావేదికపై కాంగ్రెస్ నాయకులేంటి**

**ఎమ్మెల్యే సాబ్...జేర రైతులను పట్టించుకోండి**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి**



ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం రోజున నిర్వహించిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో సభావేదికపై జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే, మండలస్థాయి అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు సభావేదికపై కూర్చోవడం ఏంటని...ఇది ఎమ్మెల్యే అధికారిక కార్యక్రమమా...లేకుంటే కాంగ్రెస్ పార్టీ సమావేశమా అని ఇల్లంతకుంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కలెక్టర్ దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎప్పుడూ అమలు చేస్తుందో ఎమ్మెల్యే చెప్పడం లేదని, ఆసరా పెన్షన్ల పెంపు లేదు, 500ల గ్యాస్ సిలిండర్ సబ్సిడీ రావడం లేదనీ, కొత్త పెన్షన్లు లేవు, రైతు కూలీలకు ఇస్తామన్న 12000 లు వంటి హామీలు ఎక్కడపోయాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసమే అడ్డగోలు హామీలు ఇచ్చిందని..తీరా అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదనీ విమర్శించారు.రైతు ఋణమాఫీ చేస్తామని చెప్పిన మాట ఇప్పటి వరకు పూర్తి చేయలేదని గత యాసంగి సీజన్ నుంచి ఇప్పటి వరకు ఐదు నెలలుగా రైతుబంధు డబ్బులు రైతులకు ఇవ్వడం లేదన్నారు. మరో 20 రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం అయ్యి రైతులు వరినార్లు పోసుకునే సమయం వచ్చిందని ఇంకెన్నడు రైతులకు రైతుబంధు డబ్బులు వేస్తారని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పలుగా పేరుకుపోయిందని లారీలు రాక ధాన్యం తూకం వేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న కూడా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు చీమకుట్టినట్లైన లేదని దుయ్యబట్టారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.



## విజేతలకు బహుమతుల ప్రధానం

కరీంనగర్, మే 03(వాయిస్ టుడే): స్థానిక వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే సందర్భంగా విద్యార్థులకు పత్రిక స్వేచ్ఛపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రభావం అనే అంశంపై వ్యాసరచన మరియు వకృత్వపు పోటీలను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా మీడియా పోషిస్తున్న పాత్ర చాలా గొప్పదని అలాగే మీడియాకు ఉన్నటువంటి ప్రాథమిక హక్కులను కాపాడావల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని తెలిపారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పత్రిక ప్రపంచానికి లాభాలు మరియు నష్టాలు ఉన్నాయని వాటిని గ్రహించుకుంటూ పత్రికా రంగం ముందుకు వెళ్లాలని సూచించారు. ఈరోజు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవోభీ శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బైర%శీ% మహేష్ పాల్గొన్నారు.




## ఎస్ ఎస్ సి 2025 ఫలితాలలో కివి విద్యార్థుల హవా

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 03 : ఇటీవల విడుదలైన ఎస్ ఎస్ సి ఫలితాలలో అండర్ రైల్వే గేట్ కరిమాబాద్ కివి పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారు.అ పాఠశాల విద్యార్థులు పేంట్ కర్.లిఖిత 577, సల్ల .వినూత్న 576, చిదురాల ప్రశాంత్ 576, సుంకరి సాయి అంజన్ 574, దొంత సంజన 572, మార్కులు సాధించగా 500 పైచిలుకు మార్కులను 33 మంది విద్యార్థులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ఒక ప్రకటన లో తెలిపారు. మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థి, విద్యార్థినిలను శనివారం నాడు పాఠశాల ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ ,పాఠశాల డైరెక్టర్ దాసి రజిని ,అధ్యాపక బృందం మురళి, శాంతకుమారి, రమేష్, ఇంతియాజ్, రాకేష్, వెంకటేశ్వర్లు, శ్రీధర్ పాల్గొన్నారు.



## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అర్చన, పూజా కార్యక్రమలు

### భక్తులకు అన్నదాన వితరణ

హన్మకొండ ( వాయిస్ టుడే ) మే 03 : హనుమకొండ పద్మాక్షి రోడులో గల హనుమత్గిరి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు శనివారం రోజు ఉదయం ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచారి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకము చందన సేవ స్వామివారికి సపోటా పండ్లతో అలంకరణ అర్చనలు పూజా కార్యక్రమలు నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. తదుపరి 500 భక్తులకు అన్న ప్రసాదము ను ఉచితంగా పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గందె కృష్ణ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, కరుదశద్ కుమార్ గంద్రతి సుధాకర్ సమ్మయ్య, హనుమాన్ స్వాములు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు

### నిరసన కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తీసుకువచ్చి మతోన్మాద చర్యలు చేపడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. వరంగల్ ఎంజిఎం ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్స్ నుండి హనుమకొండ జక్రియా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీలో పాల్గొని హిందూస్థాన్ జిందాబాద్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ చట్టం సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నదని, దేశ లౌకిక స్వభావానికి సవాల్ విసిరే ఇలాంటి చట్టాలను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని డాక్టర్ కావ్య పిలుపునిచ్చారు.



## మంగపేట మండలంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు వేడుకలు

వాయిస్ టుడే ములుగు జిల్లా ప్రతినిధి మే 3: మంగపేట మండలంలో కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో శివాలయం లో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కస్తూరిబాయి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు మిఠాయిలు పంపిణీ చేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి లక్ష్మణ్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ,%ూాజూ% చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ ,మండల సీనియర్ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య,వాలీబాబా, తడూరి రఘు ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, మేడారం మాజీ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, %ూాజూ% వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, %ూాజూ% డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు ,జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మండల నాయకురాలు పార్వతి, అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు సోషల్ మీడియా వారియర్స్, వివిధ హెూదాలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్లీ బర్డ్‌ను సద్వినియోగం చేసుకోండి..

### నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 03 : ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5% రిబెట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్) వసూళ్ల, హీట్ వేవ్ పై కమిషనర్ అధికారులతో శనివారం మేయర్ సమీక్షించారు

ఎర్లీ బర్డ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఏడవ తేదీ వరకు గడువు పొడిగించినందున ప్రాపర్టీదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలసి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి, 5% రిబెట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్) వసూళ్ల, హీట్ వేవ్ పై సమీక్షించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎర్లీ బర్డ్ ద్వారా ఆస్తి పన్ను చెల్లిస్తే ఐదు శాతం రిబేట్ పొందవచ్చు అని, ఇప్పటివరకు బల్దియా వ్యాప్తంగా 25 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను వసూలు అయిందన్నారు. ఇంక మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నగర ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందాలని కోరారు.

ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ ప్లాట్ల క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించు గడువు నేటితో ముగుస్తుందని, ఇప్పటివరకు 30,500 మంది ప్లాట్ల క్రమబద్ధీకరణకు 170 కోట్ల రూపాయల ఫీజు చెల్లించారని తెలిపారు. అధికారులు ఫీజులు చెల్లించిన వారికి త్వరితంగా క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు జారీ చేయాలన్నారు.

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శుక్రవారం హైదరాబాద్లో హీట్ వేవ్ పై తీసుకోవాల్సిన చర్యలపై ఏక్షన్ ప్లాన్ విడుదల చేసి ఆదేశించిన విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ అన్నారు.

వేసవిలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షించుకునేందుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని మేయర్ అధికారులను కోరారు. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పుల దృష్ట్యా ఇప్పటికే నగరవ్యాప్తంగా చలివేంద్రాలు, ముఖ్య కూడళ్ల వద్ద గ్రీన్ షేడ్లు బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి తోడుగా కుక్కలకు, పక్షులకు నీటి తొట్టెలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధిక ఉష్ణోగ్రత వల్ల ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అందుకుగాను కమర్షియల్ కాంప్లెక్స్ సెల్లార్లలో నిర్మాణాలు లేకుండా చూడాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఎలా నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని టపాకాయలు తయారు కేంద్రాల వద్ద, ఎక్కువ గన్నీ బ్యాగులు ఉన్నచోట్ల, ప్లాస్టిక్ సామాగ్రి అధికంగా ఉన్న ప్రాంతాల్లో నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు.

అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి రెడ్ మార్క్ స్టిక్కర్ వేసి వర్షాకాలానికి ముందే ఆయా శిథిల గృహాలను తొలగించేలా ప్రణాళిక బద్దంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని డిఎఫ్ ఓ ను ఆదేశించారు.

జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే మాట్లాడుతూ సమన్వయంతో ఎండలు, వడగాలుల నుంచి ప్రజలు రక్షించుకునేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్లీ బర్డ్ ద్వారా పన్ను పై 5 శాతం రిబెట్ అవకాశం ఈ నెల 7వ తేదీతో ముగిస్తున్నందున ఆస్తి పన్ను చెల్లింపుదారులు చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు.

ఈ సమీక్షలో అదనపు కమిషనర్ జొనా, ఉప కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్, డీఎఫ్ఓ శంకర్ లింగం టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి హయాంలో అభివృద్ధి శూన్యం

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్



తొర్రూరు, మే 3 వాయిస్ టుడే : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాయంలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ తో కలిసి సోమశేఖర్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పట్టణంలోని ఖమ్మం వరంగల్ హైవే రోడ్డుపై డివైడర్ ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపాలిటీ భవనం, జూనియర్ సివిల్ కోర్టు, బాలికల గురుకుల పాఠశాల భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రిగా ఉండి తొర్రూరు పట్టణంలో ఏ ఒక్క ప్రభుత్వ భవనాలను నిర్మించలేదని, అభివృద్ధి పనులకు కేవలం శంకుస్థాపనలు మాత్రమే చేసి వదిలేసారని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో నిధులు కేటాయించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,గుండాల నర్సయ్య, ధరావత్ సోమన్న,దొంగరి శంకర్,ఆలువాల సోమయ్య,ముద్దసాని సురేష్, బసనబోయిన రాజేష్, బసనబోయిన మహేష్,చిదిరాల రవి, ధరావత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజధాని ఏసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

వాయిస్ టుడే తొర్రూర్ మే 3 : తొర్రూర్ పట్టణంలో హైటెక్ హంగులతో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త సర్వీస్ లను లాంచ్ చేస్తూ వస్తున్న తెలంగాణ ఆర్టీసీ తాజాగా రెండు రాజధాని ఏసి బస్సులను ఆర్టీసీ యాజమాన్యంతో కలిసి,జెండా ఊపి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి .. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్.. ఈ బస్సు తొర్రూర్ వయా తిరుమలగిరి,మోత్కూర్ మీదుగా హైదరాబాద్ పట్టణానికి సర్వీస్ అందించనుంది, ప్రయాణికులతో కలిసి,కొత్త రాజధాని బస్సులో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి టికెట్ కొని, ప్రయాణం చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు,హైటెక్ హంగులతో రూపొందించిన ప్రైవేట్ బస్సులకు దీటుగా రూపొందించిన ఈ బస్సులను ప్రయాణికులకు సౌకర్యం కోసం సురక్షితమైన వేగవంతమైన ఏసి బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు, ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఆర్టీసీలో వీలైనంత సాంకేతికతను ఉపయోగిస్తున్నామని తెలిపారు, బస్సు సేవలను అందరు వినియోగించుకోవాలని కోరారు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ నాయకులు, ఆర్టీసీ యాజమాన్యం, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# పక్షపాత దోరణిలో వ్యవహరిస్తున్న జిల్లా అధికారి

### కోమరం భీమ్ ఎస్టీ ఇసుక క్వారీ సభ్యులు

### నెల రోజులు దాటిన గ్రామసభ జరపకపోవడంలో అర్థం ఏమిటి?

### ఓవర్ లాప్ మా ఇసుక క్వారీలని ప్రారంభిస్తేనే అవుతుందా?



వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో మే 03: మంగపేట మండలం రమణక్కపేటలో కొమరం భీమ్ ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఒక్కటే ఉన్న ఎందుకు గ్రామ సభ జరపడం లేదని మా గ్రామ పంచాయతీ లో గల ఇసుక క్వా రీలకు వెంటనే గ్రామ సభ నిర్వహించాలని సొసైటీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామ సభ జరిపించమని సర్క్యులర్ జారీచేసి నెల రోజులు దాటిన కూడా నేటి వరకు గ్రామ సభ జరపకుండా కాలయాపన చేయడం ఏమిటి గ్రామసభ సఖాలంలో జరుప కుండ వర్షా కాలం వచ్చే వరకు సాగదీసి ఈ సంవత్సరం ఇటు ఆదివాసీ సొసైటీని సోసైటీ కుటుంబాల ను అటు గ్రామ స్తు లను ఆర్థికంగా దె బ్బతీయ్యాలనే ధోర ణిలో కలెక్టర్ వ్యవహా రిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇట్టి గ్రామ సభలను వెం టనే జరిపించాలని మండల స్థాయి అధి కారికి జిల్లా స్థాయి అధికారులు అదన పు కలెక్టర్లను,జిల్లా కలెక్టర్ ను,ఐటీడీఏ పీఓను కొమరం భీమ్ సొసైటీ సభ్యులు గ్రా మస్తులముపలు మా ర్లు నిత్యము కలుస్తూ అభ్యర్థనలు చేసిన కూడా పట్టించుకో కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పొం తన లేని కల్లబొల్లి మాటలు చెబుతు న్నారని ఏజెన్సీ గ్రామాలలో 1359 పస్లీ 1/59,1/70 చట్టాలను కలెక్టర్ తుంగలోకి తొక్కి గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తూ పట్టా భూములలో ఇసుక మేటల తొల గింపు పేరుతో కలెక్ట ర్ తన ధన దాహార్తిని తీర్చుకుంటున్నారని గిరిజన సొసైటీలకు గ్రామసభ పెట్టమంటే ఓవర్ లాప్ అయినవి అని చెప్పే కలెక్టర్ న డి గోదావరిలో పట్టా భూముల ఇసుక మేటల తొలగింపు అ నే నెపంతో గిరిజనే తర కాంట్రాక్టర్లకు పర్మిషన్ ఎలా ఇస్తు న్నార ఇసుకమేటల తొలగింపు అంటే మళ్ళీ ఆ భూము లను రైతులకు తిరిగి సాగులోకి రావాలి కానీ మన కలెక్టర్ పర్మిషన్ ఇచ్చిన ఏ ఒక్క పట్టా ల్యాండ్ కూడా తిరిగి సాగు భూమిలోకి రాదు కలెక్టర్ సదరు కాంట్రా క్టర్లకు ఎంతకు అ మ్ముడుపోయాడో ఇ ట్టే అర్థమవుతుందని సదరు కలెక్టర్ పైన ఇంటిలిజెన్స్ వాళ్లతో కూడా విచారణ జరిపించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తక్షణ మే మా రమణక్కపేట లో పేసా గ్రామ సభ జరిపించి మా కొమరం భీమ్ సొసైటీ గ్రామ ప్రజలు ఆర్థి కంగా ఎదుగుటకు సహకరించాలని కోరుతున్నామని లేని యడల పై కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆదివాసీ సంఘాలు, స్థానిక మంత్రి వివిధ రాజకీయ పార్టీలు మద్దతుగా నిలవాలని కోరుకుంటు న్నామని అన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది

**సన్న బియ్యం పంపిణీతో 84% నిరుపేదలకు ఆకలి తీరుతోంది**

**ధాన్యం పండించడంలో ఉమ్మడి రాష్ట్రంలోని రికార్డును అధిగమించాం**

**రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ**

**భారీ స్థాయిలో భద్రకాళి చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులు..**

**నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో అధికారులతో సమీక్షా సమావేశం**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా సాగునీటిపారుదల, పౌర సరఫరా శాఖలపై సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయఏ సీతక్క లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగునీటిపారుదల శాఖ అభివృద్ధి పనుల పురోగతి, పౌర సరఫరాల శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ ను కూడా సందర్శించడం జరిగిందన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పంటలను స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండని వరి పంట తెలంగాణలో వానాకాలం, యాసంగిలో పంటలు పండిందన్నారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. రబీ, యాసంగి సీజన్లకు సంబంధించి సన్న ధాన్యానికి 500 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ రెండు సీజన్లలో తెలంగాణలో పండినంత ధాన్యం ఉమ్మడి రాష్ట్రంలో పండలేదన్నారు. 80 నుంచి 84% జనాభా కు సన్న బియ్యంతో భోజనంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదని అన్నారు. అధికారులు వేరిఫైచేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామన్నారు. 3 లక్షల మందికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఎఫ్.సి.ఐ ధాన్యం అమ్మే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందన్నారు.

ప్రభుత్వం సహాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చే విధంగా ఐదు లక్షల ఎకరాలకు వచ్చే విధంగా సాగునీరు నిరంతర అందించేలా ముందుకెళుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పష్టమైన ప్రణాళికతో రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. ఇప్పటివరకు రెండున్నర లక్షల వరకు ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు. దేవాదుల పూర్తి చేసి ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క బ్యారేజ్ కు తెలంగాణ రాష్ట్రానికి గోదావరి నది జలాలను 40% పైగా నీటిని కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు చత్తీస్గడ్ ముఖ్యమంత్రితోను చర్చించినట్లు తెలిపారు. ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు సంవత్సరానికి 23 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని, ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన నిధులను కేటాయించి పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో సాగునీటి పారుదల శాఖను బలోపేతం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సూచించిన విధంగా సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు అంశంపై సంబంధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా ఇరిగేషన్ అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను, ఆగివున్న పనులన్నింటిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేసి రైతన్నలకు సస్యశ్యామలంగా నీరందించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు అధికారులతో సమీకక్షించినట్లు తెలిపారు. వర్షాకాలంలో ఏవిధంగా ధాన్యం పండించారో అదేవిధంగా వేసవిలో కూడా ధాన్యం పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల అందించిన పండించిన ధాన్యాన్ని సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులు ప్రభుత్వం చిత్తశుద్ధి చేస్తుందన్నారు. భద్రకాళి పురాతన చెరువని, 50% పనులు పూర్తి అయ్యాయని అన్నారు. రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఇది అధికారుల పనితీరు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. జంట నగరాలకు అద్భుతమైన ట్యాంక్ బండ్ అని, బ్యాలెన్స్ వర్క్ ను షార్ట్ టెండర్లను పిలిచి పూర్తి చేస్తామన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందు పనులు పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో గిరిజన గ్రామాలు అధికంగా ఉన్న దృష్ట్యా ఆయా గ్రామాల పరిధిలో వాగులు ఉన్నందున చెక్ డ్యామ్ లను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో సాగునీటి కాలువల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా తమ తమ నియోజకవర్గాలలోని సాగునీటి కాలువలు, చెరువులు, వాగులు, సాగునీటికి ఇబ్బందులు, తదితర సమస్యలను మంత్రుల దృష్టికి రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, భూపాలపల్లి, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కే.ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, మురళి నాయక్ మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటిపారుదల శాఖకు సంబంధించి ఎమ్మెల్యేలు సూచించిన అంశాలపై ఈఎన్సీ అనిల్ కుమార్, అశోక్ కుమార్ వాటి పరిష్కారానికి తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య, బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ ప్రావీణ్య, సత్య శారద, అద్వైత్ కుమార్ సింగ్ , దివాకర్ టిఎస్, రిజ్వాన్ భాషా షేక్, రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్లు, సాగునీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

**భద్రకాళి చెరువు పూడికతీతను పరిశీలించిన మంత్రులు..**

రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పూడికతీత పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను మంత్రులు అడిగి తెలుసుకున్నారు. పూడికతీత పనులను త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రులు ఆదేశించారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు గోదావరి జలాల సాధన కోసం కొత్తగూడెంలో భారీ ప్రదర్శన, సభ

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

**ముగ్గురు మంత్రులు ఉండి జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తారా?**

**జిల్లాలో రిజర్వాయర్లు లేకుండా చేస్తారా?**

**ముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్.**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే3: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల సాధన కోసం పోరాటం ఉధృతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు, శనివారం నాడు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని,పాత డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం పాతబస్ డిపో నుంచి పద్మశాలి కళ్యాణ మండపం వరకు వందలాది మందితో భారీ ప్రదర్శన నిర్వహించారు, అనంతరం మచ్చ వేంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సు లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు, ప్రాజెక్టు కోసం సాగు భూములు ఇచ్చిన రైతులకే సాగునీరు ఇవ్వకుండా చేస్తారా అని ఆయన ప్రశ్నించారు, ప్రాజెక్టు డిజైన్లు ఎవరి ప్రయోజనం కోసం మారుస్తున్నారని ప్రశ్నించారు, మంత్రి భూములకోసం జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తారా అని ప్రశ్నించారు డిజైన్ మార్చడం వల్ల జిల్లాలో నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్లు లేకుండా పోయాయని ఇది జిల్లా ప్రజలకు చేసిన తీవ్ర అన్యాయమని అన్నారు, జిల్లా రైతాంగం రాజకీయాలకతీతంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి పాత డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

రీడిజైన్లు ఎవరి ప్రయోజనం కోసం? మంత్రి భూములకోసమా? కమీషన్ల కోసమా?లిసిపిఎం సూటి ప్రశ్న. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్.. మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాకు అన్యాయం జరుగుతుంటే జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల సాధన కోసం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, ఎంపీ తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహాప్రస్థానం పాదయాత్ర వందరోజులు 2600కి,, మీ చేశామని,పోతినేని సుదర్శన్ నాయకత్వంలో మహారైతు పాదయాత్ర చేశామని తెలిపారు,తలాపునే గోదావరి పోతుంటే జిల్లా రైతులు సాగు నీరు లేక అవస్థలు పడుతున్నారని సిపిఎం సాగునీటి ప్రాజెక్టుల కోసం పోరాటం చేసిందని అన్నారు, సీతారామ ప్రాజెక్టు వచ్చిందని సంతోషపడ్డ ప్రజలకు మిగిలింది విషాదమేనని అన్నారు,డిజైన్ మార్చి గోదావరి జలాలను తరలించుకుపోతుంటే చూస్తూ ఊరుకోవద్దని సాగునీటి సాధనకు మరో ఉద్యమం చేద్దామని పిలుపునిచ్చారు,

జిల్లాలో ఉన్న చెరువులన్నింటికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటి సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు, ప్రాజెక్టు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, డిస్ట్రిబ్యూటరీ కాల్వలను పూర్తి చేయాలని, జిల్లా రైతాంగానికి నీళ్ళు ఇవ్వకుండా తరలిస్తే చూస్తూ ఊరుకోమని జిల్లా వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,ఎ జె రమేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి,కొక్కెరపాటి పుల్లయ్య,కారం పుల్లయ్య, ,లిక్కి బాలరాజు,అన్నవరపు సత్యనారాయణ,రేపాకుల శ్రీనివాస్ , జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ,కొండపల్లి శ్రీదర్,,ఎస్ ఏ నబి, గడ్డం స్వామి,నిమ్మల వేంకన్న,భూక్యా రమేష్,కొండబోయిన వెంకటేశ్వర్లు,ముదిగొండ రాంబాబు,యాసా నరేష్,సత్రపల్లి సాంబశివరావు,మోరంపూడీ శ్రీనివాసరావు,మండల కార్యదర్శులు కొమరం కాంతారావు,ఆలేటి కిరణ్, ఈసం నర్సింహారావు,పాకాల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో డ్రైవర్ పై కేసు నమోదు

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బాకూరుపల్లి తండాకు చెందిన రమావత్ బాల్య (70) అనే వ్యక్తి నడుచుకుంటూ శనివారం ఉదయం 9 గంటలకు గొల్లపల్లిలోని యూనియన్ బ్యాంకుకు వెళుతున్న క్రమంలో మహారాష్ట్ర కు చెందిన నితిన్ గష్యం గిరి అనే వ్యక్తి తన బొలెరో వాహనంతో బాల్యను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన బాల్యను అక్కడే ఉన్న స్థానికులు ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాల్య కుమారుడు మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొలెరో వాహనం డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ప్రొబేషనరీ ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

## కోదాడ గవర్నమెంట్ హాస్పిటల్ స్థలం కబ్జా ఆరోపణలపై మంత్రి ఉత్తమ్ స్పందించాలి



కోదాడ , మే3( వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ ప్రభుత్వ దావఖాణాకు చెందిన స్థలం కబ్జాకు గురైందంటూ గత పది సంవత్సరాలుగా వస్తున్న ఆరోపణలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి తక్షణమే విచారణకు ఆదేశించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ ఆదివారం కోదాడకు వస్తున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యక్రమాల్లో హాస్పిటల్ సందర్శన కూడా ఉన్నదని చెప్పారు. గత కొన్ని ఏండ్లుగా కోట్లాది రూపాయల విలువ చేసే హాస్పిటల్ స్థలం అన్యాక్రాంతమైనదని ఆధారాలతో సహా సామాజిక కార్యకర్తలు ఎన్నిమార్లు అధికారులకు, అమాత్యులకు వినతిపత్రాలు సమర్పించినా స్పందించిన నాథుడే లేడని ఆరోపించారు. ప్రస్తుతం కోదాడలో వంద పడకల హాస్పిటల్ కొరకు నూతనంగా భవనాలు నిర్మిస్తున్నందున అన్యాక్రాంతమైన స్థలాన్ని స్వాధీనం చేసుకొని హాస్పిటల్ లో కలిపితే ప్రజలకు విశాలమైన హాస్పిటల్ అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కనుక మంత్రి తక్షణమే కబ్జా ఆరోపణలపై స్పందించాలని, అన్యాక్రాంతమైన స్థలాన్ని స్వాధీనపర్చుకొని హాస్పిటల్ స్థలంలో కలపాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.



## ఐ ఎన్ టి యుసి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హుజూర్నగర్ మే 3 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్నగర్ పట్టణంలోని ఇందిరా భవన్ లో ఐ ఎన్ టి యు.సి 78వ ఆర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును, కట్ చేసి కార్మికులతో కలిసి మిఠాయిలు పంచుకున్న రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 మే 3న ఐ ఎన్ టి యు సి యూనియన్ నీ మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ వారి నేతృత్వంలో నిర్మాణం చేయబడిందని, నేటికీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భారతదేశంలో మూడు కోట్ల 90 లక్షల, కార్మిక సభ్యత్వాన్ని కలిగి అతి పెద్ద ట్రేడ్ యూనియన్ గా నిలిచిందని, మన హుజూర్నగర్ నియోజకవర్గంలో కూడా, గౌరవ రాష్ట్ర ఇరిగేషన్ మరియు సీవిల్ సప్లై శాఖ మాత్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి సూచనలతో, ప్రభుత్వ రంగ కార్మిక యూనియన్ను ప్రైవేట్ పరిశ్రమలలో అసంఘటిత రంగాల లో ఐ ఎన్ పిటి యుసి అనుబంధంగా యూనియన్లను ఏర్పాటు చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం నిరంతరం, శ్రమిస్తున్న యూనియన్ అని వారు తెలిపారు కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య, మేళ్లచెరువు ముక్కంటి ,పాశం రామరాజు యాదవ్, సలిగంటి జానయ్య, యోహాన్, షేక్ జాన్ సైదా, కస్తాల దిల్లు, లలిత, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు,




## గిరిజన గ్రామ పంచాయతీలకు భవనాలు నిర్మించాలి

### మౌళిక సమస్యలను పరిష్కరించాలి

పాలేరు, మే 3 (వాయిస్ టుడే): ఖమ్మం జిల్లా గిరిజనుల అభివృద్ధికి ఐటిడిఏను ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.శనివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ గిరిజన సంఘం పాలేరు నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నూతనంగా ఏర్పడిన గిరిజన తండాలకు పంచాయతీ కార్యాలయాలు లేక గుడిసెల్లోనే పరిపాలన కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు మంజూరు చేసి వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు, తండాలలో తాగునీటి సమస్యతో పాటు అనేక సమస్యలతో గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారానికి ప్రభుత్వం అధికారులు కృషి చేయాలని కోరారు.గిరిజనుల సాగులో ఉండి ఇప్పటికీ భూమిపై పట్టా పొందని వారికి భూభారతి చట్టంలో అందరికీ హక్కులు కల్పించాలని సూచించారు. నియోజకవర్గ సమగ్రంగా అభివృద్ధి సాధించాలంటే ముందుగా ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు గిరిజన దళిత గ్రామాలు ప్రజలను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చేసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని గుర్తు చేశారు.తండాలలో సర్వేలు నిర్వహించి సమస్యలపై ఆందోళన, పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉద్యమాలకు గిరిజన సంఘం కార్యకర్తలు,ప్రజలు సహకరించాలని విన్నవించారు. ఈ సమావేశంలో గ పాలేరు డివిజన్ కార్యదర్శి మూడు గన్యా నాయక్ నాయకులు గుగులోతు నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ హలవత్ రామీ బాయ్,వడిత్తియా రూప్లా నాయక్,బోడ రేణుకా,భూక్యా వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 4 మే 2025



## యువకుల మరణం కలచివేసింది

### నారాయణపూర్ బాధిత కుటుంబాలకు పరామర్శ

### ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలో ఇటీవల రంజాన్ ముందు రోజు జరిగిన యాక్సిడెంట్ లో ఇద్దరు యువకులు మరణించడం బాధాకరమని, తనను ఎంతగానో కలచివేసిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ సోదరుని కుమారుడు షేక్ అవేజ్, షేక్ అఫ్రోజ్ స్కూటీపై సిరిసిల్లకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొని చికిత్స పొందుతూ ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం నారాయణపురం గ్రామానికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. తనతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెన్దే శ్రీను, మాజీ జెడ్పిటిసి ఏలూరు రాజయ్య, బండారి బాల్ రెడ్డి, పడిగల రవీందర్ గుప్తా,పందిర్ల లింగం గౌడ్, గంట వెంకటేష్ గౌడ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, గుర్రపు రాములు, తదితరులు ఉన్నారు.



## వడ్ల తరలింపులో వేగాన్ని పెంచాలి

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిష్టం పల్లి పరిధిలో గల ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు శనివారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మాట్లాడుతూ వడ్లను తరలించడంలో హమాలీలు ఆలస్యం చేయవద్దని హమాలీలతో మాట్లాడారు ఒకవైపు అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉందని తూకం వేసిన వడ్ల బస్తాలను వెంట వెంట రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు తెలిపారు. లారీలు గోదాంకు వెళ్ళిన వెంటనే ఒక వ్యక్తిని పంపించి ట్రక్ షీట్ తీసుకోవాలని అన్నారు. తూకంలో ఇలాంటి వ్యత్యాసం ఉండవద్దని ప్రభుత్వం ప్రకటించిన తూకానికే వడ్లను తూకం వేయాలన్నారు. సుమారు వారం రోజుల వ్యవధిలో వడ్లను తూకం వేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని దీనికి రైతులు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్య లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, డైరెక్టర్ మిండేటి శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు చిన్ని బాబు, గంట పందిళ్ళ శ్రీనివాస్, రైతులు మహిళా సంఘం నిర్వాహకులు పాల్గొన్నారు.



## పట్టు వస్త్రాలంకరణ వేడుకలు

హుజూర్నగర్ మే 3 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్నగర్ పట్టణంలోని నాగుల వంశ వేద రవి దంపతుల కూతురు రూతిక కుమారుడు వరుణ్ ల నూతన పట్టువస్త్రాల అలంకరణ వేడుకకు కార్యక్రమం లో పాలుగొని చిన్నారులను ఆశీర్వధించిన హుజుర్నగర్ నియజకవర్గం ముస్లిమ్ మైనార్టీ అధ్యక్షులు షైక్ సైదా మరియు హుజుర్నగర్ పట్టణ గౌడ సోసిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టి 19వ వార్డ్ కాంటెస్టేడ్ కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ మరియు గాంధీ హాస్పటల్ మేనేజమెంట్ అబ్బీమల్ల కోటి విజయ్ కుమార్ స్టాఫ్ జబ్బార్ పాల్గొన్నారు.



## హుజూర్నగర్‌లో ఎస్సీ వర్గీకరణ సంబరాలు

హుజూర్నగర్: మే 3 (వాయిస్ టుడేప్రతినిధి): 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ అని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు శనివారం ఒక ప్రైవేట్ కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ విచ్చేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా,,పిడమర్తి రవి ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ తీర్మానం పొందడంతో సహచర సభ్యులతో స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు ఇట్టి కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావు టి పి ఎస్ డిఎఫ్. టి ఎన్ జీవో ఎస్, జిల్లా అధ్యక్షులు ఇంద్రబాబు కాంగ్రెస్ నాయకులు కస్తాల దిల్ మాదిగ జేఏసీ జిల్లా నాయకులు నందిగామ సైదులు ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు కస్తాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## కోహెడ మండలం శనిగరంలో అధునాతన పాడి క్లీనర్ అండ్ డ్రయ్యర్ యంత్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



వాయిస్ టుడే ప్రతినిధి మే 3 హుస్నాబాద్ నియోజకవర్గం : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడమండల కేంద్రంలో ఆటోమేటిక్ పాడి డయ్యర్ క్లీనర్ అది నాతన యంత్రాన్ని అధునాతన యంత్రాన్ని ప్రారంభించి అనంతరం ఐకేపీ కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు..

ధాన్యం తరలింపు వాహనాల ఇబ్బంది లేకుండా చూసుకోవాలని , రైతులకు ధాన్యం పేమెంట్ వెంటవెంటనే పడేలా జాగ్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటోమేటిక్ పాడి డ్రయ్యర్ క్లీనర్ అధునాతన యంత్రాన్ని శనిగరం లో ప్రారంభించుకోవడం జరిగింది. ఎక్కువ వరి ధాన్యం కొనుగోలు ఉన్న ప్రాంతంలో ఈ యంత్రాలు అందిస్తున్నాం. శనిగరం ప్రాజెక్ట్ దగ్గర ఉండడంతో ఇక్కడ వరి ధాన్యం ఉత్పత్తి అధికంగా ఉంటుంది

శనిగరం ప్రాజెక్ట్ కాలువలు పూడిక తీస్తే వరి అధికంగా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.. ఇంటిగ్రేట్ స్కూల్ టెండర్ ఐపోయింది..పనులు కూడా ప్రారంభం అవుతున్నాయి..

180 కోట్లతో కోహెడ మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు ప్రారంభం కానున్నాయి. శనిగరం కి బస్సు కావాలని అడిగారు త్వరలోనే ఏర్పాటు చేస్తాం. మీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి గ్రామాల్లో మంచి నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం కొత్త యంత్రాలు కాపాడుకోవడానికి 5 లక్షలతో షెడ్డు ఏర్పాటు చేస్తున్నాం

అకాల వర్షాలు వల్ల రైతులకు ఇబ్బంది కలగకుండా తాటిపత్రులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. తేమ శాతం మంచిగా ఉంటే త్వరగా ధాన్యం కొనుగోలు జరుగుతుంది కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళా సంఘాలకు ధన్యవాదాలు వంటి మామిడి దగ్గర వెజిటబుల్ మార్కెట్ మాదిరి శనిగరం వద్ద చేపల మార్కెట్ ఏర్పాటు చేస్తాం ఫిష్ మార్కెట్ వచ్చి పోయే వారు కొనుక్కునేలా ఏర్పాటు చేస్తాం ఫిషరీస్ సంఘాలు అక్కడే చేపలు అమ్ముకోవాలి. మహిళా సంఘాల తరుపున రైస్ మిల్ ఇవ్వాలని కోరుతున్నారు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు రైస్ మిల్ ఇవ్వాలని పరిశీలన ఉంది.. అలాంటిది ప్రారంభమైతే మొదట ఇక్కడే రైస్ మిల్ ప్రారంభిస్తాం.




## మహిళా చట్టాలపై వారి గ్రామానికి వెళ్లి వారి ఉన్న ప్రదేశం వద్ద అవగాహన కల్పిస్తూ రక్షణగా నిలుస్తున్న హుస్నాబాద్ షీటీమ్ బృందం

వాయిస్ టుడే ప్రతినిధి మే 3 హుస్నాబాద్ ప్రతినిధి : ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి. హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పందిళ్ళ గ్రామంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు,

సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన హుస్నాబాద్ హెడ్ కానిస్టేబుల్ వాణి, హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, పాల్గొన్నారు.

## జిల్లా మహా సభ విజయవంతంపై ఆహ్వాన సంఘం ఎన్నిక

### మే 25, 26న జరగనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

### అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ కన్వీనర్ కెచెల రంగారెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే3: అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం దమ్మపేట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ కన్వీనర్ కెచ్చేల రంగారెడ్డి,ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య లు మాట్లాడుతూ జాతీయ మార్కెటింగ్ విధానాలనేది పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉందన్నారు సామాన్య ప్రజలకు ఏది అందుబాటులో లేదన్నారు రాష్ట్ర వ్యవసాయ రంగానికి తీరని లోటు అన్నారు రాష్ట్ర వ్యవసాయ కూలీలకు ఈ ప్రభుత్వం సరైన వేతనం చెల్లించకపోవడం వలన ఇతర రాష్ట్రాలకు వెళ్లి విట్టి చాకిరీ చేసే పరిస్థితి నెలకొంది అదేవిధంగా ఇక్కడే ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు చెల్లించాలని ఇతర రాష్ట్రాలకు ప్రతి కాలంలోనూ పనులకు వెళ్లి 700 మంది కూలీలు చని పోవటం జరిగింది. వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బహుజలాలకు సొత్తుగా మారిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలన నియంత పాలనైందని ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు కానీ ఈ రెండూ కూడా ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం కాలేదన్నారు. ఈ దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని దుయాపట్టారు. ఈ కార్యక్రమంలో, అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆలిండియా కమిటీ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి, అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పౌర హక్కుల సంఘం సి ఎల్ సి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రవి, జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి కిషోర్, ఆమర్లపూడి రాము, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం తదితరులు పాల్గొన్నారు.


## జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పెరిగిన ప్రసవాల సంఖ్య

**- రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ స్పెషల్ ఫోకస్**

**- డిసిహెచ్ఎస్, సూపరిండెంట్లు వైద్య సిబ్బంది సమన్వయంతో మంచి ఫలితాలు**

### పెరిగిన నార్మల్ డెలివరీలు, తగ్గిన సిజేరియన్ సెక్షన్లు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే3 : జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులైన భద్రాచలం, చర్ల, అశ్వరావుపేట, మణుగూరు, బూర్గంపాడు, పాల్వంచ ఇల్లందులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండేది. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరత పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించగా, జిల్లా కలెక్టర్ అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలపై ఆకర్షితులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లను మారుమూల ప్రాంతాలైన వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించడం జరిగింది. స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు రేడియాలజీ డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు సర్కారు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు 24 గంటలు అందుబాటులో డాక్టర్లు వైద్య సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, గర్భిణీ స్త్రీలకు చేసే ఎన్నిటిఫ్ఫా స్కాన్లు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు మరియు కూలర్లు ఏర్పాటు చేయడం అన్నీ కలగలిపి ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది.





మచ్చుకకు మణుగూరు ఆసుపత్రిలో ఫిబ్రవరి నెలలో కేవలం 8 డెలివరీలు కాగా, ఏప్రిల్ నెలలో 58 డెలివరీలు అవడం విశేషం. జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో 300 ఉన్న ప్రసవాల సంఖ్య ఏప్రిల్ నెలలో 400 కు చేరింది. భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో కోత లేకుండా సుఖప్రసవాల సంఖ్య అధికంగా ఉంది. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా తక్కువగా ఉంది. సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు 30 నుండి 40 వేలు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు మరియు సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద ప్రజలు తమ కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.